


# సెంటర్ సెన్సేషన్

## సౌందర్యం

### కోనే వెంకట నాగ ఆంజనేయులు

డియర్ నిర్మలా

23న వైజాగ్‌లో యింటర్వ్యూ ఉంది. 22 మెయిల్‌లో వస్తున్నాను. వైజాగ్‌లో అడ్రెస్‌ను బట్టి యిల్లు కనుక్కోవడం చాలా కష్టమట కదా! స్టేషన్‌కి వచ్చి రిసీవ్ చేసుకుంటావు కదూ బంగారు కొండా!

నీ నిరుపమ.

తా.క: యింటర్వ్యూ అయిన తరువాత మరో నాలుగైదు రోజులు మీ యింట్లోనే ఉంటాను కాచుకో!

చిన్నగా నవ్వుకుంది నిర్మల.

యిరవై రెండోతేదీ వైజాగ్ స్టేషన్‌లో హడావిడిగా ఉంది. పదిహేను నిముషాల లేటుతో మద్రాస్ మెయిల్ పెద్ద చప్పుడు చేసుకుంటూ వచ్చింది.

"హాయ్ నిర్మలా", ఓ కంపార్ట్‌మెంట్ గుమ్మం ముందు నిరుపమ నిలబడి నవ్వుతూ చెయ్యి వూపుతోంది.

నిర్మల భర్త చెయ్యి పట్టుకుని ఆ పెట్టెవైపు లాక్కుపోయింది. రైలుదిగి స్నేహితురాల్ని కౌగించుకుంది నిరుపమ. నువ్వేలా ఉన్నావంటే నువ్వేలావున్నావని ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేసుకుని - అక్కడ మరో శాల్తీ ఉన్నాడని జ్ఞాపకం రావడంతో ఈ లోకానికి వచ్చారు.

"మావారు మనోహర్. ఎప్పుడో పెళ్ళిలో చూసి వుంటావు", పరిచయం చేసింది నిర్మల.

పరస్పరం నమస్కరించుకున్నారు మనోహర్, నిరుపమ.

యథాలాపంగా చేతులు జోడించాడు గానీ నిరుపమను చూసిన వెంటనే మనోహర్ శిలై పోయాడంటే అతిశయోక్తి కాదు.

కారణం - నిరుపమానమైన ఆమె అందమే!

అంతదూరం నుండీ రైల్లో ప్రయాణం చేసి రావడంతో ముఖం వాడి పోయినా అద్భుత సౌందర్యంతో విరాజిల్లుతోందామె.

చక్కటి ఒంపుసొంపులున్న అందాలరాశి ఆమె.

మనోహర్ ఆమె ముఖంపై నుండి చూపు మరల్చుకోలేక పోతున్నాడు. నిండైన ఆమె గులాబీరంగు పెదవులతని మదిని దోచుకున్నాయి.

తను పెళ్ళిలో ఒకే ఒక్కసారి చూశాడామెను.

నిర్మల కింతఅందమైన స్నేహితురాలుందా అని అప్పుడే అనుకున్నాడు.

నిజం చెప్పాలంటే నిర్మలను కూడా ఆమె అందానికి ముగ్ధుడయ్యే పెళ్ళి చేసుకున్నాడు మనోహర్.

"మాస్టారూ! ఏమిటలాగుడ్లప్పగించి చూస్తూవుండిపోయారు? మనం వచ్చింది "జూ"కి కాదు. రైల్వే స్టేషన్‌కి.". మనోహర్ భుజం పట్టి కుదిపింది నిర్మల.

ఉలిక్కిపడి ఈలోకంలోకి వచ్చాడు మనోహర్.

ముత్యాల పలువరుస తళుక్కుమనేలా కిలకిలా నవ్వింది నిరుపమ.

స్నేహితురాళ్ళిద్దరినీ ఆటో ఎక్కించి తను స్కూటర్‌మీద ఫాలో అయ్యేడు మనోహర్.

బంధువర్గంలో మనోహర్‌కి మంచివాడు, బుద్ధిమంతుడు అన్న బిరుదులున్నాయి. అవకాశం దొరికినప్పుడు ఆడపిల్లలతో సరదాగా కబుర్లు చెబుతాడు తప్పితే ముందుకు వెళ్ళడు.

కానీ నిరుపమను చూసిన తరువాత మనోహర్ మనసెందుకో

## పెద్దలకు మాత్రమే



## ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు



తీయని బాధకు లోనైంది.

పదేపదే ఆమె ముఖంవైపు చూడడానికతడు తహతహ లాడసాగేడు. ముఖ్యంగా ఆమె పెదవులతని మదిలో దిగులు నింపుతున్నాయి.

ఆమెతో నవ్వుతూ మాట్లాడడానికి అతనికి సాహసం చాలడం లేదు. కానీ అది ఆరోజుకు మాత్రమే.

ఆ మరునాడు – భార్యకోరికపై ఆఫీస్‌కి సెలవుపెట్టి నిరుపమను తన స్కూటర్ మీద యింటర్వ్యూకి తీసుకు వెళ్తూ – 'నీ జన్మ ధన్యమైందిరా మనోహర్' అని తనను తనే అభినందించుకున్నాడు మనోహర్.

ఆమె తనకు తగలకూడదని ఎంత జాగ్రత్త పడినా కుదుపులలో ఆమె గుండెలు అతని వీపుని మృదువుగా హత్తుకుంటూనే వున్నాయి – అతని మనస్సు జివ్వుమనేలా

అప్సరా హోటల్ ముందు స్కూటర్ ఆపాడు.

టిఫిన్ చేస్తూ కాసేపటిలోనే యిద్దరూ గలగలా నవ్వుతూ మాట్లాడుకునేంత సన్నిహితులైపోయారు.

"మీకు పెళ్ళవడం చాలా కష్టం తెలుసా? " హఠాత్తుగా అన్నాడు మనోహర్ కాఫీ సిప్ చేస్తూ.

"ఏమండీ? నేనందంగా లేనా? " బుంగమూతిపెట్టి అడిగింది నిరుపమ కాఫీ త్రాగి పెదాలు మృదువుగా రుమాలుతో తుడుచుకుంటూ.

ఆమె రుమాలునైనా కాకపోతినే అని నిట్టూర్పుతూ – మీకు భర్తగా రాబోయే వ్యక్తి ఎంత అందంగా ఉండాలి? మగవాళ్ళలో అంత అందమైన వాళ్ళు ఎక్కడున్నారు? " అన్నాడు మనోహర్ కొంటెగా

"ఓహ్ అదా!" అని కిలకిలా నవ్వి", మీరు నా అందాన్ని మరీ పొగిడేస్తున్నారు బాబూ" అందామె సిగ్గుపడుతూ.

"నిజం చెప్పడానికి నేనెప్పుడూ వెనకాడనండోయ్ తెలుసా" అన్నాడు మనోహర్.

"అలాగా! అయితే మగవాళ్ళలో అందమైన వాళ్ళుండరా? నేనింకా మీరు చాలా బాగుంటారని అనుకుంటున్నానే" అమాయకత్వం నటిస్తూ ఆమె అన్న మాటలు మనోహర్ గుండెల్లో తెలియని బాధను రేపాయి.

మాట్లాడుతున్నంతసేపూ ఆమె కళ్ళవైపో, పెదవులవైపో తప్ప మరెటూ చూడటం లేదతను.

పాలమీగడ లాంటి శరీరచ్ఛాయ ఆమెది.

ఒక్కక్షణం చూపు మరల్చితే అపురూపమైన ఆమె అందాన్ని చూడడం ఒక్క క్షణంపాటు మిస్ అవుతానన్న భయంతో చూపు మరల్చడం లేదతను.

ముచ్చటైన ఆమె గులాబీ పెదవులు అతన్ని మరీ మరీ వూరిస్తున్నాయి.

ఆ పెదవులను ఒక్కసారి ముద్దాడగలిగితే....!

యింటర్వ్యూ అయిపోయిన తరువాత మధ్యాహ్నం రెండు గంటలకు యింటికి బయలు దేరారు స్కూటర్‌మీద.

ఎంతగా ఆమెకు తగలకుండా కూర్చోవాలని అతను ప్రయత్నించినా ఆమె మాత్రం అతనికి తగలకుండా కూర్చోవడానికే మాత్రం ప్రయత్నించలేదు.

"యింటర్వ్యూ బాగా చేశానోయ్. బావగారి దయవల్ల బస్సుల బాధ తప్పింది. "యింటికి రాగానే చెప్పింది నిరుపమ మనోహరని మొదటి సారిగా 'బావగారూ' అని సంబోధిస్తూ.

"అరే! బయటికి వెళ్ళి వచ్చేలోగానే మా ఆయన నీకు బావగారైపోయారా!" అంది ఆశ్చర్యంగా నిర్మల.

"యిందులో ఆశ్చర్యపోవడానికేముందే! మా అమ్మ నిన్ను 'అమ్మాయ్' అనే కదా పిల్చేది. నాకంటే నువ్వు ఆరు నెలలు పెద్దదానివి కూడానూ. మీ ఆయన నాకు బావగారు కాకమరేమవుతారు? " వాదించింది నిరుపమ.

ఏదెలా ఉన్నా ఆ 'బావగారు' అన్న నిరుపమ పిలుపు మాత్రం మనోహర్ లోపుల కింతలూ, గిలిగింతలూ రేపింది.

ముగ్గురూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేశారు.

"ఏమోయ్! మీ ఫ్రెండ్‌కి వూరు చూపించవా? సాయంత్రం ఎక్కడికి వెళ్దాం? సినిమాకా? బీచ్‌కా? అడిగేడు మనోహర్.

"నా ఫ్రెండేమిటి? మీ మరదలేకదా! తన్నే అడగండి" అంది నిర్మల.

నిరుపమ సినిమాకే ఓటు వేసింది.

'శారద'లో 'సాజన్'కి టిక్కెట్లు తీసుకుని పైకి వెళ్ళేరు.

'జగదాంబ థియేటర్', లోపలి నుంచి రివాల్వింగ్ దారి మీదుగా నడుచుకుంటూ పైనెక్కడో ఉన్న 'శారద' చేరేటప్పటికి సుకుమారులకు ఆయాసం రాకమానదు.

"హమ్మయ్య! యిదేంపోలండీ బాబూ యింతపై నుంది" ఆయా



## ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు

సంతో గుండెలమీద వెయ్యివేసుకుని సీట్లో కూలబడింది నిరుపమ.

సినిమా వచ్చి చాలా రోజులైనా నెమ్మదిగా హాలు నిండిపోయింది.

అటు ప్రక్క యిటు ప్రక్క సీట్లలోకి కేవలం ఆడవాళ్ళే రావటంతో మనోహర్ తప్పని సరిగా నిరుపమ, నిర్మలలకు మధ్యలో కూర్చోవలసి వచ్చింది.

సినిమా చూస్తున్నంత సేపూ నిరుపమ ఏదో ఒక కామెంట్ చేస్తూనే ఉంది మనోహర్‌ని 'బావగారూ' అని సంబోధిస్తూ.

సీట్ రెస్ట్‌మీద ఆ యిద్దరి చేతులూ కాకతాళీయంగా తగులుతూ మనోహర్‌లో విద్యుత్తును పుట్టిస్తున్నాయి. కాకతాళీయం లేనప్పుడు మధ్యమధ్యలో మనోహర్ కావాలనే తన చేతుల్ని ఆమె చేతులకు తగిగించడం మొదలు పెట్టేడు.

నిరుపమ యిదేమీ గమనించినట్లుగా లేదు–

సినిమాను పూర్తిగా ఎంజాయ్ చేసింది నిరుపమ ఒక్కతే. ఊపిరిలో ఊపిరి కలిసిపోయేంత దగ్గరగా నిరుపమ ఉండడంతో మనోహర్ సినిమాపై పూర్తి దృష్టిని కేంద్రీకరించలేకపోయాడు. నిర్మలకు హిందీ అర్థంకాకపోవడంతో ఆమె తనకర్థమైనంత వరకూ మాత్రమే ఆనందించగలిగింది.

యింటికి ఆటోలో తిరిగి వస్తున్నంత సేపూ నిరుపమ సినిమా గురించి మాట్లాడుతూనే ఉంది.

మనోహర్ నవ్వుతూ ఆమె కామెంట్స్ విన్నాడు తప్పితే పెద్దగా మాట్లాడలేదు.

ఆటోలో మాత్రం మనోహర్‌కి నిరుపమ ప్రక్కనే కూర్చునే ఛాన్స్ తగల్లేదు.

రాత్రి భోజనాలైన తరువాత స్నేహితురాళ్ళిద్దరూ ఒక గదిలో, మనోహర్ మరో గదిలో సెటిలయ్యారు.

వాళ్ళగదిలో స్నేహితురాళ్ళిద్దరూ ఒకే మంచంమీద చేరి చిన్ననాటి ముచ్చట్లలో పడ్డారు.

తనగదిలో ఒంటరిగా పడుకున్న మనోహర్ మనసులో అశాంతి, అలజడి.

కళ్ళు మూసినా తెరిచినా నిరుపమ మనోహరమైనవ రూపమే కళ్ళలో మెదులుతోంది. ఆమె చిలిపితనం, అపురూపలావణ్యం అతని మనసుని అల్లకల్లోం చేస్తున్నాయి. అందమైన గులాబీ రంగు నిండు పెదవులు తడితో మెరుస్తూ అతన్ని వూరిస్తున్నాయి.

భార్య స్నేహితురాలి పట్ల తను అంతగా ఆకర్షితుడవడం భావ్యమేనా అనన ఆలోచన అతనికి రాలేదాసమయంలో.

ఒక్కసారి ఆ మధురాధరాలను ముంబించాలన్న అతని కోరికకు ఆనకట్ట పడడం లేదు.

హాల్లో గడియారం పదకొండు గంటలు కొట్టింది.

మనోహర్‌కి నిద్ర పట్టడం లేదు.

ఒక్కసారి నిరుపమ రూపాన్ని చూడాలని ఎందుకో కోరిక కలుగుతోందతనికి ఆ అర్ధరాత్రిలో.

నెమ్మదిగా మంచంమీద నుండి లేచాడు.

గడియారం చేసే టిక్కుటిక్కు శబ్దం తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది.

ప్రక్క గది ముందుకు వచ్చి నిలబడ్డాడు. గదిలో నుండి మాటలు వినబడడం లేదు. స్నేహితురాళ్ళిద్దరూ నిద్రలోకి జారుకున్నట్లున్నారు.

పిల్లిలా అడుగులో అడుగువేసుకుంటూ గదిలోకి ప్రవేశించాడు.

నీలంరంగు బెడ్‌లైట్ కాంతి పలుచగా వ్యాపించి ఉంది గదిలో.

నెమ్మదిగా మంచం దగ్గరకు నడిచేడు.

మంచంమీద అవతల ప్రక్క నిర్మల, యిటువైపు నిరుపమ పడుకుని ఉన్నారు.

నిర్మల గోడవైపు తిరిగి పడుకుని ఉంది.

వెల్లకిలా పడుకున్న నిరుపమ గాఢ నిద్రలో ఉంది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు ఆమె గుండెలు లయబద్ధంగా కదులుతూ మనోహర్ గుండెల్లో గుబులు రేకెత్తించ సాగేయి.

ఆమె ముఖంవైపు దృష్టి సారించేడు మనోహర్.

ప్రశాంతంగా నిద్రపోతోందామె. ఆమె పెదవులు తడితో మెరుస్తున్నాయి. నిండైన బుగ్గలు సిమ్లా యాపిల్స్‌ను గుర్తు తెస్తున్నాయి.

మనోహర్ నెమ్మదిగా వంగేడు తన ముఖాన్ని నిరుపమ ముఖం మీదకు తెచ్చేడు. రెండే అంగుళాల ఎడం ఉంది యిద్దరి ముఖాలకూ. వెచ్చటి ఆమె ఊపిరి మనోహర్ బుగ్గలకు వేడిగా తగులుతోంది.

నెమ్మదిగా తలదించి ఆత్రంగా అపురూపంగా మెల్లగా మెత్తగా ఆమె పెదవులపై తన పెదవులానిచ్చేడు.

వెయ్యి వోల్టుల కరెంటు ఒక్కసారిగా ఆమె పెదవులలో నుండి తన పెదవుల్లోకి ప్రవహించిన అనుభూతి పొందేడు.

అయిదే అయిదు క్షణాలు.

ఆమె పెదవులపై తన పెదవులు ఒత్తి నాలుకతో నెమ్మదిగా ఆమె పెదవులు స్పృశించేడు.

అనిర్వచనీయమైన తీయటి అనుభూతి కలుగుతోందతనికి. అతనూహించనిది జరిగింది అయిదో క్షణంలో. తన పెదవులపై కలిగిన ఒత్తిడికి మెలకువ వచ్చినట్టు టక్కున కళ్ళు తెరిచింది నిరుపమ.

అంత దగ్గరలో ఆమె కళ్ళు అతని కళ్ళలోకి సూటిగా చూశాయి. అయోమయంగా, క్షణాల్లో పరిస్థితిని అర్థం చేసుకుందామె మెదడు.

గబుక్కున లేచాడు మనోహర్ క్షణాల్లో గుమ్మందాటి తన గదిలోకి వచ్చిపడ్డాడు. మంచంమీద వాలిపోయాడు. గుండెలు వేగంగా కొట్టుకోవడం స్పష్టంగా తెలుస్తోంది. ఒళ్ళంతా చెమటలు.

పది క్షణాల్లో ఆ మధురానుభూతిని ఆస్వాదించే అదృష్టం కూడా అతనికి కలుగలేదు.

అరగంట ఉద్విగ్నంగా గడిపిన తరువాత కుదుటపడ్డాడు మనోహర్. అతని మెదడు యిప్పుడు ఆలోచనలో పడింది.

ఈ పేజీతో
సెంటర్ సెన్సేషన్
కథ అయిపోతుంది.
చదవడం అయిపోగానే
(అవసరం అనుకుంటే)
దాచేసుకోండి

ఛ! ఎంతపని చేశాడు తను?

రేపు ఆమెకు తన ముఖం చూపించడం ఎలా? ఆమె జరిగింది రేపు నిర్మలతో చెబితే? నిర్మల తనని అసహ్యించుకుంటే?

పరిపరి విధాల ఆలోచించసాగేడు.

ఆ రాత్రి అతని కంటిమీద కునుకు లేదు. ఎప్పటికో నిద్రపట్టింది. అదీ కలత నిద్రే!

తెల్లవారు ఝామున మెలకువ వచ్చింది.

బాత్‌రూంకి నిర్మల వాళ్ళగది ముందు నుండే వెళ్ళాలి. ఆ గదిని సమీపిస్తుండగా మాటలు వినబడడంతో ఆగిపోయాడు.

నిరుపమ నిర్మలతో అంటోంది.

"బావగారు రాత్రి మన గదిలోకి వచ్చారు. నువ్వే అనుకున్నారేమో నాకో ముద్దు ప్రసాదించి వెళ్ళి పోయారు తెలుసా? "చాలా తేలిగ్గా, క్యాజువల్‌గా చెప్పింది నిరుపమ.

నిర్మల ఒక్క క్షణం మౌనంగా ఉండిపోయింది.

"ఏం ఈ మధ్య ఉపవాసం ఉంచేవా బావగారిని? ఆగలేక పోయుంటారు" అంది నిరుపమ నవ్వుతూ.

మనోహర్ మనస్సు కుదుటపడింది. నిర్మల అనుకుని తనను ముద్దు పెట్టుకున్నాననుకుంటోంది నిరుపమ. అదీ ఒకందుకు మంచిదే! నిర్మల నమ్మిందా? లేదా?

చటుక్కున మంచి ఆలోచన రావడంతో వెనక్కి వెళ్ళి తన మంచంమీద వాలిపోయాడు.

ఉదయం ఎనిమిదయింది. నిరుపమ బాత్‌రూంలో ఉంది.

నిర్మల ముభావంగా గదిలో ఉప్మా ప్రయత్నంలో ఉంది.

మనోహర్ వంటగదిలోకి వచ్చేడు. నిర్మల నడుంచుట్టూ చేతులు వేశాడు. "రాత్రి నీ కోసం ఎంతసేపు ఎదురు చూశానో తెలుసా? ఎంతకీ రావు. స్నేహితురాలు రాగానే భర్తను మరిచిపోవాలా?

యింక ఆగలేక మీ గదిలోకి వచ్చి దొంగచాటుగా ఓ ముద్దు దొంగిలించేములే" కళ్ళలో కొంటెతనం మేళవించి అన్నాడు మనోహర్. అతనిచేయి ఆమె నడుంమీద మడతను సరిచేస్తోంది చిలిపిగా.

నిర్మల మనసు ఒక్కసారిగా తేలికయింది.

దూదిపింజలా తయారయిందామె మానసం.

ఛఛ! అనవసరంగా ఆయన్ను అనుమానించింది తను.

అయితే జరిగింది పొరపాటన్నమాట. తనే అనుకుని నిరుపమను ముద్దు పెట్టుకున్నాడన్నమాట. యిప్పుడు 'ఆ విషయం' భర్తకు చెప్పడం అనవసరం. 'జరిగింది' తెలిస్తే నిరుపమ ముఖం చూడడానికతడు సిగ్గుపడతాడు.

అందుకే అంది.

"నాకు తెలుసులెండి ఏం అంత సిగ్గులేనితనం? ఆ సమయంలో నిరుపమ చూసి ఉంటే మనపరువేమయ్యేది? ఎంత ఆటపట్టించి ఉండేది తను మనల్ని?" చిరుకోపంగా ప్రశ్నించింది.

"సారీ డియర్" చెవిలో గుసగుసగా అని మనస్సులో 'హమ్మయ్య' అనుకున్నాడు.

ముగ్గురి మనసులూ యిప్పుడు ఏ విధమైన అలజడీ లేక నిర్మలంగా ఉన్నాయి.

ఆ తరువాత – నిరుపమ ఉన్నన్ని రోజులూ మనోహర్ ఆమెతో మామూలుగా, మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించేడు.

నిరుపమ వెళ్ళిపోయిన తరువాత మనోహర్ ఆఫీస్‌కి ఒక లెటర్ వచ్చింది.

బావగారికి! ఆరోజు రాత్రి కావాలనే అది నేనని తెలిసే మీరలా చేశారని నాకు తెలుసు. మరునాడు ఉదయం మీరు వింటున్నారని తెలిసే నిర్మలతో చెప్పేను. అది విన్న మీరు నిర్మలతో తననే ముద్దు పెట్టుకున్నట్లుగా చెప్పేరట. మీరు తనతో అలా చెప్పాలనే నేనామెతో ఆ విధంగా అన్నాను. నేననుకున్నట్లే జరిగింది. దీనివలన అందరికీ మేలే జరిగింది. నిర్మల మిమ్మల్ని అనుమానించలేదు. ఆ తరువాత నాకు మీనుండి 'యిబ్బంది' కలగలేదు. మీరు మళ్ళీ ఆ ప్రయత్నం చేయలేదు. ఏమైనా మా బావగారు జంటిల్‌మెన్ అనే నానమ్మకం. నా పెళ్ళికి పిలుస్తాను. వస్తారు కదూ! ఉంటాను. మీ మరదలు నిరుపమ.

ఉత్తరం చదివిన మనోహర్ కాసేపు అలా ఉండిపోయాడు.

నిరుపమా నువ్వెంత గొప్పదానివి!

"నీ పెళ్ళికి తప్పక వస్తాను మరదలా! మనస్ఫూర్తిగా అనుకున్నాడు మనోహర్.

వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్ *



## సం'గీత'

'పెళ్ళికొడుకు' షూటింగ్‌కెళ్ళి వచ్చిన సంగీత హుషారుగా కనిపించింది. బాపు–రమణ గారి 'ముత్యాలముగ్గు'లో యింతలేసి కళ్ళతో కవ్వించిన 'సంగీత' ఇంతకాలం తెరమరుగయిపోయింది. యిందుకు తన స్వయం కృతాపరాధమే కారణమంటుంది. మళ్ళీ యిప్పుడు చిత్రాల్లో వదిన పాత్రలు, తల్లి పాత్రలు చేయడానికి సిద్ధపడతానంటుంది. దేనికయినా 'సమ్–గీత' కావాలి కదా!

— సాయిరాం

